# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి



**కావలి, మే 27 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం గౌరవరం జాతీయ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. మరో ముగ్గురు తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ ప్రమాదంలో మోక్షగుండం సురేష్‌బాబు(60), అనంతరాజు లక్ష్మీనారాయణ(65)లు ఇద్దరు చనిపోయారు. అన్నపూర్ణ, ఆదిలక్ష్మి, నాగమణిలు తీవ్ర గాయాలపాలై నెల్లూరు వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. వివరాలు ఇలావున్నాయి. నెల్లూరు జిల్లా కందుకూరు నియోజకవర్గంలోని శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి (మాలకొండ స్వామి)ని దర్శించుకుని కారులో నెల్లూరుకు వెళ్తుండగా మార్గమధ్యంలోని గౌరవరం జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. ముందు వెళ్తున్న లారీని ఈ కారు ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న ఐదు మందిలో ఇద్దరు చనిపోయారు. ముగ్గురు తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ సంఘటనలో కారు నుజ్జునుజ్జు అయింది. నెల్లూరుకు చెందిన అక్కచెల్లెళ్ల కుటుంబాలు కారులో మాలకొండస్వామిని దర్శించుకొని నెల్లూరుకు వెళ్తుండగా ఈ ప్రమాదం సంభవించింది. ఈ అక్కచెల్లెళ్ల భర్తలిద్దరు చనిపోయారు. సంఘటన ప్రదేశం నుంచి మృతదేహాలను, క్షతగాత్రుల్ని కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు. బంధువుల రోదనలతో కావలి ఏరియా వైద్యశాల విషాదంలో మునిగింది. గాయపడ్డ ముగ్గురు నెల్లూరు వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. కావలి డిఎస్పీ వెంకట రమణ, రూరల్ సిఐ రాజేష్, ఎస్ఐ వెంకట్రావులు సంఘటన ప్రదేశాన్ని సందర్శించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జగనన్న గృహనిర్మాణాలు వేగవంతం చేయండి



**సంగం మే 26 ప్రభాతవార్త** సంగం మండలం తిరమన తిప్ప వద్ద ఉన్న జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణాలను హౌసింగ్ పిడి నరసింహరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఇళ్ల నిర్మాణాల నాణ్యతను తనీఖి చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లాలో ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని ఆయన తెలిపారు. నాణ్యతలో రాజీ పడకుండా నిర్మాణాలు వేగవంతంగా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట హౌసింగ్ ఏ.ఇ ,సిబ్బంది తదితరులున్నారు.

## పొలంబడిపై రైతుల్లో మరింత అవగాహన పెంచాలి



**కోవూరు, మే 27 ప్రభాతవార్త :** పొలంబడి ఏర్పాటు చేయడంలో గల ఉద్దేశాన్ని రైతులకు పూర్తిగా వివరించి వారిలో అవగాహన కల్పించినప్పుడే ఈ కార్యక్రమానికి గుర్తింపు వస్తుందని జిల్లా వ్యవసాయాధికారి సుధాకర్‌రాజు అన్నారు. కోవూరు పంచాయతీ పరిధిలోని గుమ్మలదిబ్బ గ్రామంలో ఉన్న రైతు భరోసా కేంద్రంలో శనివారం కోవూరు వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాలకు చెందిన వీఏఏలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రదానంగా వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన మార్పులపై కూడా రైతుల్లో మరింత అవగాహన పెంచేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా రైతు మిత్ర గ్రూపులకు ఏయే యంత్ర పరికరాలు వారి దగ్గర ఉన్నాయి అనే విషయాలను కూడా సంబంధిత గ్రామాల్లో రైతుభరోసా కేంద్రంలో నోటీస్ బోర్డులో ఏర్పాటు చేసేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఈ గ్రూపులు బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించేలా దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా రైతులు విచక్షణారహితంగా పురుగులు మందులు వాడడం వలన పర్యావరణంలో సమతుల్యత ఏర్పడడమే కాకుండా సాగు ఖర్చులు కూడా ఘననీయంగా పెరిగేందుకు అవకాశం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎరువుల యాజమాన్యం, నీటి యాజమాన్యం పురుగు మందులను అవసరమైన మేరకు పిచికారి చేసే విషయంలో రైతులకు మరింత అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా రైతులు తమ ఇష్టానుసారంగా పురుగుల మందులు వాడడం వలన మిత్ర పురుగులు కూడా నశించే అవకాశం ఉందన్నారు. ప్రతి ఆర్‌బీకేలో ఉన్న రికార్డు రిజిస్టర్లను పారదర్శకంగా నమోదు చేయాలన్నారు. వ్యవసాయ శాఖ డీపీడీ టి. సత్యవాణి మాట్లాడుతూ పొలంబడి కార్యక్రమాన్ని ఒక ప్రణాళిక బద్దంగా నిర్వహించేలా వీఏఏలు తగు చొరవ తీసుకోవాలన్నారు. ముఖ్యంగా పొలంబడి ఏర్పాటు ఉద్దేశంపై రైతులకు పూర్తిస్థాయిలో వివరించాలని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత, లక్ష్మీ మాధురి, శాస్త్రవేత్త కిరణ్‌కుమార్, మండల వ్యవసాయాధికారి చక్రవర్తిలు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారులు ఇందిరావతి, కృష్ణయ్య, లక్ష్మి, తదితరులు ఉన్నారు.

## యంపీడీఓ కార్యలయాన్ని తనిఖీ చేసిన జడ్‌పి సిఇఓ



**రాపూరు, మే27 ప్రభాతవార్త** రాపూరు మండల ప్రజా పరిషత్ కార్యలయాన్ని శనివారం జిల్లా పరిషత్ సిఇఓ చిరంజీవి తనిఖీ చేశారు. ఈ సందర్భంగాఆయన కార్యలయంలోని పలు రికార్డులు పరిశీలంచారు. సిబ్బంది హాజరు పట్టీని పరిశీలంచారు. అంతకు ముందు ఆయన వేపినాపి గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసి ప్రజలకు మెరుగైన సేవలను సచివాలయం ద్వారా అందించాలనిసిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. సచివాలయం సిబ్బంది బదిలీల కోసం అన్‌లైన్‌లో ధరఖాస్తూ చేసుకోవాలన్నారు. అంతర్‌జిల్లాల బదిలీలు కూడా నిర్వహిస్తున్నట్లు వచ్చే నెల 3వ తేది లోపు బదిలీలలకు ధరఖాస్తు చేసుకోవాలని ఆయనకోరారు. ఈయన వెంట రాపూరు యంపీడీఓ వీర్రాజు, కార్యలయం సిబ్బంది చంద్రశేఖర్, ఉదయయిని, కరుణాకర్, అన్సర్‌బాబా తదితరులున్నారు.

## కోనలో వైభవంగా పెంచలస్వామి కళ్యాణ మహోత్సవం



**పెంచలకో(రాపూరు), మే27 ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శనివారం శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాల అనంతరం వచ్చిన మూడవ శనివారం కావడంతో పెద్ద ఎత్తున భక్తులు కోనకుచేరుకోని స్వామి వారి దర్శనానికి భారుల తీరారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తుల గోవింద నామస్మరణలతో కోన మారుమోగిపోయింది. ఈ సందర్భంగా తెల్లవారుజామున స్వామి వారి ములవిరాట్‌కు అభిషేకం, గోపూజ, స్వామి వారికి పూలంగి సేవ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 9.30కి స్వామి వారి కళ్యాణ మండపంలో స్వామి వారికి ఉభయదేవేరులతో వేదమంత్రోచ్చరణల మద్య వేదపండితులు కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి అమ్మవార్లను తిరుచ్చిపై వుంచి కోనలో తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్లకు సహస్ర దీపాలాంకరణ సేవ నిర్వహించారు. భక్తులకు కావలసిన బోజన వసతి ఏర్పాట్లను ఆలయ సహాయక కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి, ఆలయ సిబ్బంది పర్యవేక్షించారు.

## నందవరంలో గాలి వాన బీభత్సం



**మర్రిపాడు, మే27 ప్రభాతవార్త:** మండలపరిధిలోని నందవరం, రాంపల్లి, రామానాయుడుపల్లి , డిసిపల్లి తదితర ప్రాంతాల్లో శనివారం సాయంత్రం ఉన్నట్టుండి ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో కూడిన గాలివాన బీభత్సం సృష్టించింది. అనంతరం నందవరంలో దిన్నకట్ట సెంటర్లో గత ప్రభుత్వం మంచినీటి కొరకు ఏర్పాటు చేసిన ఎన్‌టిఆర్ సుజల స్రవంతి స్కీమ్, వాటర్‌ప్లాంట్ ఈదురుగాలులలకు రోడ్డుపై అడ్డంగా పడిపోయాయి. మరొకచోట పెద్ద భయంకరమైన శబ్ధంతో ఇండ్లపై స్లాబ్‌కు సంబంధించిన ఇటిక గోడ పడిపోయింది. రేకులపైకప్పులు ధ్వంసం కావడంతో తీవ్ర నష్టం వాటిల్లింది. రాంపల్లిలో రేకులపై చెట్లు విరిగిపడ్డాయి. దీంతో పలు ప్రాంతాల్లో గాలివాన ఉగ్రరూపానికి ప్రజలు కొద్దిసేపు భయంతో గడగడ వణికిపోయారు.

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

## ఆర్టీసీలో ఖాళీ స్థలాలపై పారిశ్రామికవేత్తలకు అవగాహన సదస్సు

**నెల్లూరు, మే27 ప్రభాతవార్త-విద్య** జిల్లా లోని వివిధ ఆర్టీసీ బస్టాండుల్లో ఖాళీగా ఉన్న స్థాలాల అద్దెప్రతిపాధనలపై ఈనెల 30న తమ కార్యాలయంలో అవగాహన సదస్సును నిర్వహిస్తున్నామని ఏపిఎస్ ఆర్టీసీ రిజల్ మేనేజర్ పి.వి శేషయ్య శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆత్మకూరు బిట్-2 5450 చదరపు గజాలు, బుచ్చిరెడ్డిపాలెం బిట్-2లో 355.5 యదరపు గజాలు, ఉలవపాడు లో 556 చదరపు గజాల స్థలాలపై పారి శ్రామిక వేత్తలకు వివరిస్తామన్నారు. తమ సంస్థ పరిదిలోని ఈ ఖాళీ స్థలాలలను 15 సంవత్సరాల పాటూ అద్దె ప్రాతిపదిక ఇవ్వనున్నామని, జిల్లాలోని అందరూ పారిశ్రామిక వేత్తలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఓట్లడిగే హక్కు టిడిపికి లేదు



**వెంకటాచలం మే 27, ప్రభాతవార్త** ప్రజా వ్యతిరేక విదానాలు అమలు చేసిన తెలుగుదేశం పార్టీకి ఓట్లు అడిగే హక్కు లేదని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారుపేదల సంబంధించిన అభివృద్ధి సంక్షేమా కార్యక్రములు ఎప్పటికప్పుడు అందిస్తు ప్రజల ముంగిటికే నేరుగా సచివాలయ, వాలింటర్ల ద్వారా అందజేసి పేదల గుండెల్లో చిరస్థాయిగా ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ నిలిచారని పేర్కొన్నారు. మండల పరిదిలో సర్వేపల్లి పంచాయతీలోని గడప గడప మన ప్రభుత్వ కార్యక్రములోరెండువరోజు, మంత్రి కాకాణి పాల్గొన్నారు. అనంతరం మంత్రి కాకాణి మాట్లడుతూ గతంలో పింఛన్‌కావలంటే జన్మభూమి కమిటి సభ్యులు చేత సంతకాలు చేస్తే కానే కేవలం టిడిపి కార్యకర్తలకే పదకాలు అందజేసేవారన్నారు. ఇప్పడు అలాంటి పరిస్దితులు లేవుని రాజకీయాలకు పార్టీలకు అతీతంగా అర్హత కల్గిన పేదవాడికి పదకాలు అందజేస్తున్నామన్నారు. పారదర్శంగా పథకాలు అందిస్తున్నామన్నారు. గ్రామాలు సమగ్రంగా అభివృద్ధి జరగలనే లక్ష్యంతో గ్రామలకు నిదులు మంజూరు చేసి పెద్ద ఎత్తున అభివృద్ధి సంక్షేమా కార్యక్రములు చేశామన్నారు. గతంలో అనేక మంది శాసన సభ్యులుగా పని చేశారు. అర, కుర, అభివృద్ధి జరిగింది తప్ప, సమగ్రహంగా అభివృద్ధి జరిగిన దాఖాలాలు లేవునన్నారు. దానికి నాంది పలికి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సహయ సహకారాలతో గ్రామలు పెద్ద ఎత్తున అభివృద్ధి సంక్షేమా కార్యక్రమ ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలు సంక్షేమా కార్యక్రములు చిత్తశుద్దితో పని చేస్తామన్నారు. సర్వేపల్లి నియోజకవకగంలో 89 సచివాలయాలు ఉన్నాయని ఇప్పటికి 88 పూర్తి చేసి చివరి సచివాలయం 89 సర్వేపల్లి గ్రామములో అడుగుపెట్టడం జరిగిందన్నారు. నేటితో గడప గడప కార్యక్రమ ముగిస్తుందని అన్నారు. ఉప ఎంపిపి కనుపూరు కోదండరామిరెడ్డి, ఆరుగుంట ప్రభాకర్‌రెడ్డి ఆద్వర్యంలో మహిళలు మంత్రి కాకాణికి మంగళ హరతిలతో పూలతో ఘనంగా స్వాగతం పలికారు. తహాశీల్దార్ కృష్ణ, ఎంపీడివో సుస్మిత, ఇరిగేసన్, హౌసింగ్ అన్ని శాఖలుదికారులు పాల్గొన్నారు. ,నాయకులు జిల్లా వైసిపి అదికార ప్రతినిది మండలవెంకటశేషయ్య వేమారెడ్డి రఘనందన్‌రెడ్డి, మోహన్‌నాయడు, భాస్కర్‌నాయడు, నాటకం శ్రీనివాసులు గుమ్మా మోహన్ పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి



**నెల్లూరు కార్పొరేషన్, మే27, ప్రభాతవార్త** గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంజూరైన అభివృద్ధి పనులను అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ప్రత్యేక శ్రద్ధ చూపి వేగంగా పూర్తిచేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ హరినారాయణన్ ఆదేశించారు. శనివారం ఉదయం కలెక్టరేట్ ప్రాంగణంలోని తిక్కన ప్రాంగణంలో గడపగడపకు మన ప్రభుత్వం అభివృద్ధి పనులు పురోగతిపై ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం ద్వారా క్షేత్రస్థాయిలో ప్రజాప్రతినిధులు, అధికారులు పర్యటించి ప్రజల కోరిక మేరకు మంజూరు చేసిన పనులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. సచివాలయం వారీగా అభివృద్ధి పనులు ప్రభుత్వం 20లక్షలు నిధులు మంజూరు చేస్తుందని, ఈ నిధులతో ప్రజలకు అవసరమైన మౌళిక సదుపాయాలను కల్పించడం ప్రధాన ఉద్దేశమన్నారు. పూర్తయిన పనులకు నిధులు అప్లోడ్ చేయడం, బిల్లులు మంజూరు చేయడం వంటి వివిధ దశలను నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, మున్సిపల్, పబ్లిక్ హెల్త్ శాఖల అధికారులు వారి పరిధిలో ఇంకా మొదలు పెట్టని అన్ని పనులను వేగంగా మొదలుపెట్టాలని ఆదేశించారు. అధికారులందరూ క్షేత్రస్థాయిలో పనుల పురోగతిపై ప్రత్యేక శద్ధ చూపాలని కలెక్టర్ ఈ సందర్భంగా చెప్పారు. పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, మున్సిపల్, పబ్లిక్‌హెల్త్ ఎస్ఈలు అశోక్‌కుమార్, రంగవరప్రసాద్, సంపత్‌కుమార్ ,మదరఅలీ, సిపివో సాలెంరాజు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

**లింగనిర్ధారణకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన కఠిన చర్యలు చేపట్టాలి**

జిల్లాలో నూతనంగా ఏర్పాటయ్యే ఏఆర్‌టి సరోగసి నిర్వహించాలని అలాగే ఆకస్మిక తనిఖీలు చేసి లింగనిర్ధారణకు పాల్పడుతన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్ హరినారాయణన్ అధ్యక్షతన జిల్లాస్థాయి మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ పిసి, పిఎన్‌డిటి, ఏఆర్‌టి, సరోగసి చట్టాలను జిల్లాలో సక్రమంగా అమలు చేయాలన్నారు. జిల్లాలో లింగ నిష్పత్తి ప్రతి వేయిమంది పురుషులకు 914మంది స్త్రీలు ఉన్నందున తీసుకోవాలన్నారు. నూతనంగా ఏర్పాటుచేసే ఏఆర్‌టి సరోగసి కేంద్రాలను సభ్యులందరూ సమిష్టిగా తనిఖీలు నిర్వహించి, సవివరమైన నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. కమిటీ సభ్యులైన జిల్లా మొదటి అదనపు జడ్జి జి.కబర్ధి మాట్లాడుతూ స్కానింగ్ కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న ఏఆర్‌టిక్లీనిక్స్, సరోగసి క్లీనిక్స్, స్కానింగ్ సెంటర్లు తదితర కేంద్రాలను సంబంధించిన ప్రతిపాదలు ఇన్చార్జి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకట ప్రసాద్ అందించారు. ఈ సమావేశంలో సభ్యులు డాక్టర్ గీతాలక్ష్మీ, ఎన్‌జిఒ కవితారెడ్డి, లీగల్ కన్సల్టెంట్ రూప, డిఎస్పీ శివాజీరాజు తదితరులు పాల్గొన్నారు.

# రూ.50లక్షల సెల్‌ఫోన్లు బాధితులకు అందజేసిన ఎస్పీ



**నెల్లూరు(క్రైం), మే27 ప్రభాతవార్త** రూ.50 లక్షల విలువు చేసే 212 సెల్‌పోన్‌లను భాదితులకు శనివారం జిల్లా ఎస్పీ డాక్టర్ కె.తిరుమళేశ్వర రెడ్డి స్వయంగా ఆందజేశారు. పోలీసు కార్యలయంలో వీటిని బాదితలకు ఏస్పీ ఆందజేశారు. ఈ సందర్భంగా ఏస్పీ మాట్లాడుతూ ఇప్పటివరకు జిల్లాలో రూ.90 లక్షల విలువైన 405 సెల్‌పోన్‌లను బాదితులకు ఆందజేసినట్లు తెలిపారు. మొత్తం 3054 ఫిర్యాదులు స్వీకరించి వాటిలో సరైన సమాచారం లేని పిర్యాధలు పోగా మిగిలిన 2429 ఫిర్యాదులు నమొదు చేసినట్లు తెలిపారు. నేటి సమాజంలో మోబైల్ పోన్ వినియోగించడం ఒక భాగస్వామ్యం అయిందన్నారు. ఎవరు కూడా సరైన బిల్లులు లేని సెకండ్ హ్యాండ్ మొబైల్ పోన్‌లు కోనవద్దని ఆయన ప్రజలకు సూచించారు. మొబైల్ హంట్ సేవలను ఒక్క మెసేజ్‌తో స్పందించి రికవరీ మొదలుపెట్టిన నెల్లూరు పోలీసులు వాటిని రికవరీ చేయడం మొదలు పెట్టారన్నారు. ఈ మొబైల్ హంట్ సేవలు ఎంతో ఉపయోగకరమని ఈ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. పోగోట్టుకున్న పోన్లు అందుకున్న భాదితులు ధ్యాంక్యూ ఏస్పీ సార్ అంటూ ఏస్పీకి ధన్యవాదాలు తెలిపారు. పోలీసు వ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేస్తూ పోగోట్టుకున్న పోన్‌లను తిరిగి ఆందజేయడమే ఈ మొబైల్ హంట్ లక్ష్యమని తెలిపారు. పోలీసు స్టేషన్‌కు వెల్లకుండా ఎఫ్ఐఆర్ నమొదు చేయకుండా కేవలం ఒక్క మెసెజ్ ద్వారా చోరీ లేదా మిస్ అయిన పోన్‌లను రికవరీ చేసి భాదితులకు ఆందిస్తున్నట్లు చెప్పారు. జిల్లా పోలీస్ శాఖ ధ్వారా రూపోందించిన వాట్సాప్ నెం.9154305600 ప్రారంభించిన అతి కోద్ది రోజులలోనే లక్షల విలువైన మొబైల్ పోన్‌లను సైబర్ క్రైమ్ టెక్నికల్ విభాగం రికవరీ చేసిందన్నారు. ఇందుకు సంబందింత సిబ్బందిని ఏస్పీ అభినందించారు. మొబైల్‌పోన్‌లు పోగోట్టుకున్నవారు పై నెంబర్‌కు వాట్సాప్ ద్వారా ఒక మెసెజ్ పంపాలన్నారు. వెంటనేజిల్లా పోలీసు శాఖ సంబందిత వివరాల కోసం ఒక లింక్ పంపడం జరుగుతుందన్నారు. దానిని క్లిక్ చేసి వివరాలను పూర్తి చేసిన వెంటనే కంప్లైట్ నమొదు అవుతుందని తెలిపారు. తద్వారా పోగోట్టుకున్న పోన్‌ను రికవరీ చేసి అందించడం జరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఏస్పీ(అడ్మిన్)హిమావతి తదితరులున్నారు.

# జనసైనికుల మనోభావాలు దెబ్బతీసేలా ప్లెక్సీలు ఏర్పాటు చేయడం సిగ్గుచేటు

-వైకాపా ఫ్లెక్సీలను తొలగించాలంటూ జనసేన ఆందోళన
-ప్రభుత్వ ఫ్లెక్సీలకు దీటుగా జనసేన ఫ్లెక్సీల ఏర్పాటు
-పోలీసులతో జనసేన నేతల వాగ్వాదం, పూలే విగ్రహం వద్ద తీవ్ర ఉద్రిక్తత



**నెల్లూరు, మే27 ప్రభాతవార్త-విద్య** తమ జనసైనికుల మనోభావాలు దెబ్బతీసేలా వైకాపా పార్టీ నాయకులు నగరంలో అనేక ప్రాంతాల్లో ఫ్లెక్సీలను ఏర్పాటుచేటం దారుణమని , వీటిని వెంటనే తొలగించాలని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గనుకుల కిషోర్ డిమాండ్ చేశారు. పేదలకు పెత్తం దారులకు మద్య జరుగుతున్న యుద్ధం అని అర్ధం వచ్చేలా వైకాపా నాయుకలు ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ శనివారం ఆయన నగరంలోని స్ధానిక పూలే విగ్రహం వద్ద ఆందోళణ చేపట్టారు. ఈ సందర్భంగా గునుకుల కిషోర్ మాట్లాడుతు గత రెండురోజులుగా నగరంలోని ప్రదాన కూడళ్లలో తమ మనోభావాలు దెబ్బతీసేలా వైకాపా నాయకులు ఫ్లెక్సీలను ఏర్పాటుచేయడం సిగ్గుచేటన్నారు. వీటిని వెంటనే తొలగించాలని పోలీసుశాఖను అనేకమార్లు కలిసి విన్నవించినా ఫలితం లేకపోగా ఫ్లెక్సీల ఏర్పాటు మరింత పెరిగిందన్నారు. దీంతో తాము కూడా వైకాపా ఫ్లెక్సీలకు దీటుగా తాము కూడా ముఖ్యమంత్రి అవినీతికి సంబందింన ఫ్లెక్సీలను ఏర్పాటుచేస్ధామన్నారు. పెత్తందారులకు, పేదలకు అర్ధం రానున్న ఎన్నికల్లో ప్రజలే చెబుతారన్నారు. రాష్ట్రం మెత్తం మీద ఇసుక, గ్రావెల్, సిలికా, అక్రమ మైనింగ్ వంటి కార్యక్రలాపాలను యద్దేచ్ఛగా చేస్తూ వేల కోట్లు సంపాదించిన ముఖ్యమంత్రిజగన్ వారి సోంత నిధులనుండి ప్రజలకు చేసింది ఏమిటో చెప్పాలన్నారు. నగర ఎమ్మెల్యే అనిల్ అనేకమార్లు ఫ్లెక్సీలను నిషేదిస్తామని ప్రకటించారు. కానీ ప్రస్తుతం నగరంలో ఈ ఫ్లెక్సీలను ఎలా ఏర్పాటుచేశారంటూ నిలదీశారు. అధికార పార్టీ నాయకులు రౌడీల్లా మారి ఫ్లెక్సీలను ఏర్పాటుచేస్తుంటే అధికారులు చూస్తూ ఉండిపోయారని ఇది సరైన పద్ధతి కాదన్నారు. ప్రత్యేక హోదా తస్తామని హామీ ఇచ్చిన జగన్ ప్రస్తుతం మెడలు వంచి కేంద్రానికి సేవలు చేయటం నిజం కాదా అది ప్రశ్నించారు. అణగారిన వర్గాల ప్రజలను పూల పల్లకి ద్వారా రాజ్యాధి కారులుగా చేసేందుకు విలాసమంవతమైన జీవితాన్ని వదిలి రాజకీయాల్లోకి వచ్చిన తమ అధినేత పవన్‌కళ్యాణ్‌పై అధికార పార్టీ నాయకులు బురద చల్లే ప్రయత్నం చేస్తే ఊరుకోబోమని స్పష్టంచేశారు. వెంటనే వైకాపా ఏర్పాటుచేసి ఫెకీ ్లలను తొలగించాలని లేకుంటే తమ ఆందోళణ ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్‌గౌడ్, బద్దిపూడి సుధీర్, షాకీర్, శివ. బాలు, వినోద్, శ్రీకాంత్, చిన్న, రాజా, అమీన్, షాజహాన్, మౌనీష్, వర, వర్షణ్, సాయి, ప్రసన్న, హేమచంద్ర, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**పోలీసులతో జనేన నేతల వాగ్వాదం, తీవ్ర ఉద్రిక్తత:** వైకాపా పేర్పాటుచేసిన ఫ్లెక్సీలను తొలగించాలని కొరుతూ జనసేన జిల్లా ప్రధానకార్యదర్శి గనుకుల కిషోర్ ఆధ్వర్యంలోపూలే విగ్రహం వద్ద చేపట్టిన ఆందోళణ పోలీసుల రంగ ప్రవేశంతో ఉద్రిక్తతకు దారితీసింది. వైకాపా ఫ్లెక్సీలు కడుతున్నారని పోలీసులకు అనేకమార్లు తెలిపినా వాటిని తీయలేదని , తాము కూడా ముఖ్యమంత్రి చేపట్టిన అవినీతి కార్యక్రమాలు ప్రజలకు తెలిసేలా ఫెక్సీలు ఏర్పాటు చేస్తుంటే మాత్రం పోలీసులు తమను అడ్డుకోవటం దారుణమని ఆయన తెలిపారు. జనసేన నాయకుల ఫ్లెక్సీలను పెట ్టనివ్వకుండా బాలాజీనగర్ పోలీసుస్టేషన్ సిఐ రాములు నాయక్ వారిని అడ్డుకోవటంతో పోలీసులకు, జనసేననాయకులకు తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. చట్టం అందరికి సమానమేనని వెంటనే వైకాపా ఫ్లెక్సీలను తొలగించాలని లేని పక్షంలో తాము కూడా ఆయా ఫ్లెక్సీల పక్కనే తమ ఫ్లెక్సీలను ఏర్పాటుచేస్తామన్నారు. ఫెక్సీలను తొలగిస్తామని చెప్పడంతో వాగ్వాదం సర్దుమనిగింది.

## ల్యాండ్ కన్వర్షన్ భూముల పరిశీలన



**కోవూరు, మే 26 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిధిలో ల్యాండ్ కన్వర్షన్‌కు సంబంధించిన భూముల వివరాల రికార్డులను శనివారం కోవూరు తహసీల్దార్ పద్మజ నిశితంగా పరిశీలించారు. ప్రస్తుతం వ్యవసాయ భూమిగా ఉన్న ఈ స్థలాన్ని వ్యవసాయేతర భూమిగా బదలాయింపు చేస్తున్న నేపథ్యంలో ఈ భూమికి సంబంధించిన పూర్తి వివరాలను ఆమె పరిశీలించారు. ఈ పరిశీలనలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రమణయ్య, సర్వేయర్ శ్రీనివాసులురెడ్డిలు ఉన్నారు.

## పొదుపు మహిళల్లో అవగాహన పెంచాలి



**కోవూరు, మే 27 ప్రభాతవార్త** : కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో పొదుపు గ్రూపుల్లో ఉన్న మహిళలు అందరూ పూర్తిగా అక్షరాస్యులు కావాలని ఆ దిశగా వీవోఏలు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఏపీఎం వెంకటస్వామి అన్నారు. కోవూరులోని సంఘమిత్ర కార్యాలయంలో శనివారం మండలంలోని అన్ని గ్రామాల వీవోఏలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ప్రతి పొదుపు గ్రూపులో ఇంకా ఎవరైనా నిరక్షరాస్యులు ఉంటే వారిని గుర్తించి అక్షరాస్యులుగా మార్చేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా మండలంలోని అన్ని పొదుపు గ్రూపుల్లో ఉన్న మహిళలు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ చేయించేలా వీవోఏలు దృష్టి పెట్టాలన్నారు. ఇనూరెన్స్ చేయించుకుంటే ఏ విధమైన ఉపయోగాలు ఉన్నాయో పొదుపు మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. ఇప్పటికే మండలంలో మొత్తం 12500 మంది సభ్యులు ఉండగా.. అందులో 7535 మంది ఇన్సూరెన్స్ చేయించుకున్నారని, మిగిలిన వారు త్వరితగతిన ఇన్సూరెన్స్ చేయించేలా చూడాలన్నారు. ఈ సమీక్షలో సీసీలు రాజశేఖర్, శౌరీ, వసంత, తదితరులు ఉన్నారు.

## ఏఎంసీ చైర్మన్ పరామర్శలు



కోవూరు, మే 27 ప్రభాతవార్త : కోవూరు మండలం గంగవరం గ్రామానికి చెందిన వైసీపీ మహిళా నాయకురాలు విజయలక్ష్మి కుమారుడు కార్తిక్ శనివారం డెంగ్యూ ఫీవర్‌తో మృతిచెందారు. ఈ మేరకు కార్తిక్ మృతదేహానికి కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి పూలమాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తన సానుభూతిని తెలియజేశారు. ఈ సమయంలోనే గుండె దిటవు చేసుకుని ధైర్యంగా ఉండాలని వారిని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీకుమారి, పద్మ, తదితరులు ఉన్నారు. అనంతరం కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న గృహ నిర్మాణ శాఖ ఏఈ వెంకటేశ్వర్లురెడ్డి మాతృమూర్తి సరోజనమ్మ ఇటీవల మృతిచెందారు. వారి కుటుంబ సభ్యులను కూడా ఆయన పరామర్శించి తన సానుభూతిని తెలియజేశారు.

## స్పందనలో ప్రతి అర్జీని నిశితంగా పరిశీలించండి



**బిట్రగుంట, మే 27 ప్రభాతవార్త** గ్రామ సచివాలయాలలో స్పందన కార్యక్రమంలో వచ్చే ప్రతి అర్జీని నిశితంగా పరిశీలించాలని, అర్జీదారులతో గౌరవప్రదంగా మెలగాలని మండల తహశీల్దార్ పసుపులేటి హేమంత్‌కుమార్ ఆదేశించారు. ఆయన శనివారం మండలంలోని జువ్వలదిన్నె, ఎస్వీపాళెం సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించడంతో పాటు ప్రతి దరఖాస్తుకు కట్టిన నగదు చలానాలను తనిఖీ చేశారు. ఎస్వీపాళెంలో రీసర్వే చేసిన భూములకు హద్దులను ఏర్పాటు చేసి హద్దు రాళ్ళను త్వరితగతిన జియో ట్యాగింగ్ చేయాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రెవిన్యూ సమస్యలు పరిష్కారానికి చర్యలు



**సైదాపురం మే 27 ప్రభాతవార్త** మండలంలోని రెవిన్యూ శాఖకు సంబందించి ఎటువంటి సమస్యలు ఉన్న వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని నూతన తహసిల్దారు నాగినేని శ్రీనివాసులు తెలిపారు. సైదాపురం మండల నూతన తహసిల్దారుగా ఆయన శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు దగదర్తి మండలంలో తహసిల్దారు విధులు నిర్వహిస్తు సాధారణ బదలీలో బాగంగా సైదాపురంకి రావడం జరిగిందిని తెలిపారు. మండలంలోని ప్రజలకు అందుబాటులో ఉంటు రెవిన్యూ శాఖకు సంబందించి ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్న సత్వర పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహిస్తున్న తహసిల్దారు విజయలక్ష్మీ కలువాయి మండలానికి బదలీపై వెలుతున్న సందర్భంగా రెవిన్యూ సిబ్బంది ఘనంగా సన్మానం చేశారు.

## నుడా చైర్మన్‌ను కలిసిన ఆర్.టి.ఐ కమిషనర్



**నెల్లూరుకార్పొరేషన్, మే27, ప్రభాతవార్త** నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ(నుడా) చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్‌ను ఆంధ్రప్రదేశ్ రైట్ ఇన్ఫర్మెషన్ యాక్ట్(ఆర్.టి.ఐ) కమిషనర్ రేపాల శ్రీనివాసరావు నుడా కార్యాలయానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. నుడా చైర్మన్ కమిషనర్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి సన్మానించారు. ఈ సందర్భంగా నుడా చైర్మన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ఆర్.టి.ఐ కమిషనర్ రేపాల శ్రీనివాసరావు నెల్లూరు నగరంలో ఒక ప్రవేటు కార్యక్రమానికి వచ్చేసిన సందర్భంలో నుడా చైర్మన్‌ను కలిశారని తెలిపారు. అలాగే కమిషనర్ నాకు మంచి స్నేహితుడని కూడా చెప్పారు.

## దేశంలో పెరిగిపోతున్న మతోన్మాద దోరణులు అరికట్టాలి



**కావలి, మే 27 ప్రభాతవార్త** దేశంలో పెరిగిపోతున్న మతోన్మాద దోరణులు అరికట్టడానికి లౌకికవాదానికి ఏర్పడిన ముప్పుని నియంత్రించేందుకు బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదించాలని సిపియం జిల్లా నేత ఆర్.నగేష్ తెలిపారు. కావలి సిపియం కార్యాలయంలో శనివారం 'నేటి రాజకీయ పరిస్థితులు' అనే అంశంపై నగేష్ అవగాహన కల్పించారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్ని ప్రజలు అవగాహన పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య జీవ పరిణామ క్రమం, వర్ధమాన పరిస్థితులపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపియం జిల్లా కమిటీ సభ్యురాలు షేక్ రెహానాబేగం అధ్యక్షత వహించి మాట్లాడారు. అల్లూరు, దగదర్తి, బోగోలు, కావలి రూరల్, కావలి అర్బన్‌లలోని సిపియం నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాలంటరీలు పర్మినెంట్ అయ్యే అవకాశం ఉంది



**బుచ్చి మే 27 ప్రభాతవార్త** గ్రామస్థాయినుండే పరిపాలన తీసుకొని రావాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వాలింటరీ వ్యవస్థను ఏర్పాటు చేశారని అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని ఎంపిడిఒ కార్యాలయం ప్రాంగణంలో వాలింటర్లకు వందనం కార్యక్రమంలో పురస్కారాలు అందచేసిన సందర ్భంగా ఆయన మాట్లాడుతు తెలుగుదేశం హయాంలో పెన్షన్ తీసుకోవాలంటే ఉదయం నుండి సాయింత్రం వరకు పట్టేది అని ఆయన తెలిపారు. వాలింటరీ వ్యవస్థ వచ్చిన తరువాత 1 వ తేది ఉదయం 6 గంటలకే ఇంటికి తీసుకొని వెళ్లి పెన్షన్ ఇస్తున్నారని ఆయన ప్రశంసించారు. కరోనా సమయంలో వాలింటరీలు ప్రాణాలకు తెగించి చేసిన కృషి అబినందనీయమని ఆయన ప్రశంసించారు. ఇప్పటి వరకు గడగడపకు కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకు 73 వేల ఇళ్ళు తిరగడం జరిగిందని అన్నారు. గడగడపకు కార్యక్రమంలో భాగంగా ఏ ఇంటికి వెళ్లినా ప్రజలు వాలింటరీలపైన అద్భుతంగా చెబుతున్నారని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ముందు చూపుతు ఈకార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు. వాలింటరీలు డబ్బులు కోసం పనిచేయలేదని అన్నారు. చంద్రబాబు, నారాలోకేష్ వాలింటరీల గురించి వ్యంగ్యంగా మాట్లాడుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి సచివాలయాలు, వాలింటరీలు రెండు కళ్లు అని అన్నారు. ఇద్దరు పూర్తి స్థాయిలో కష్టపడుతున్నారని ఆయన ప్రశంసించారు. జగన్‌మోహన్‌రెడ్డి వాలింటరీలు పడుతున్న కష్టాన్ని గుర్తించి వారిని ఏదో ఒక రోజు ఫర్మినెంట్ చేసే అవకాశం ఉందని అన్నారు. వాలింటరీలు చేస్తున్న కష్టం అభినందనీయమని అన్నారు. భారతదేశ చరిత్రలో సచివాలయ వ్యవస్థ, వాలింటరీ వ్యవస్థ అద్భుతమని అన్నారు. వాలింటరీలలో పోటీ తత్వం పెంచేందుకే ఈ పురస్కారాలు అని ఆయన తెలిపారు. భవిష్యత్తులో ఇదే స్పూర్తితో ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. అనంతరం నగరపాలక చైర్మన్ మోర్ల సుప్రజ మాట్లాడుతు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఏది చేసిన ఒ చరిత్ర అని ఆమె కొనియాడారు.

భారతదేశంలో ఎక్కడ లేని విధంగా మన రాష్ట్రంలో సచివాలయ, వాలింటరీ వ్యవస్థను ప్రవేశ పెట్టారని అన్నారు. కరోనా సమయంలో వాలింటరీలు సైనికులు లాగా పనిచేశారని ఆమె కొనియాడారు. అనంతరం ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు మాట్లాడారు. ఈకార్యక్రమంలోఈకార్యక్రమంలో కోవూరు నియోజకవర్గం యువజన విభాగం అద్యక్షులు నల్లపరెడ్డి రజిత్‌కుమార్‌రెడ్డి, పెన్నడెల్టా ప్రాజక్టు మాజీ చైర్మన్ యర్రంరెడ్డి గోవర్దన్‌రెడ్డి, తహసిల్దారు సుధీర్‌కుమార్, ఎంపిడిఒ నరసిహరావు ,మేనకూరు సీతారామిరెడ్డి, వైస్ చైర్పర్సన్ కోటంరెడ్డి లలితారెడ్డి, వైస్ చైర్మన్ షేక్ షాహుల్, టౌన్ అద్యక్షులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, రూరల్ అద్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి, కౌన్సిలర్లు యరటపల్లి శివకుమార్‌రెడ్డి, షేక్ షకిలాబేగం, పఠాన్ నస్రీన్, అందె ప్రత్యూషా, మైనార్టీనాయకులు షేక్ అల్లాబక్ష్, మోర్ల జయంతి, యానాదిరెడ్డి, మోర్ల మురళీ, చీర్ల ప్రసాద్ ,ఆర్‌డబ్ల్యూస్ డిఇ లీలాప్రకాష్, ఎంపిడిఒ నరసింహరావు, కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, సిఐ రామారావు, ఎస్ఐ వీర ప్రతాప్, డిప్యూటి తహసిల్దారు విజయ్‌కుమార్ , బెల్లం మల్లారెడ్డి ,పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## సామాజిక మరుగుదొడ్లు, మంచినీటి సరఫరా నిర్మాణం పనులు పూర్తిచేయాలి



**నెల్లూరు కార్పొరేషన్, మే27, ప్రభాతవార్త** జలజీవన్ మిషన్, సామాజిక మరుగుదొడ్ల నిర్మాణం, మంచినీటి సరఫరా పనులను వెంటనే పూర్తి చేయాలని ఎస్ఈ శ్రీరంగవరప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ హరినారాయణన్ ఆదే శించారు. శనివారం ఉదయం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో జల్జీవన్ మిషన్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జల్‌జీవన్ మిషన్ పథకం కింద మంజూరైన ఐదు లక్షల లోపు పనులను త్వరగా మొదలుపెట్టి పూర్తిచేయాలని సూచించారు. రెండు వారాల్లోగా ఐదులక్షల పైబడిన పనులకు టెండర్లు పూర్తిచేసి వర్క్ ఆర్డర్లు ఇవ్వాలని, ఎక్స్పెండీచర్ ఎక్కువగా నమోదు చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో ప్రతి ఇంటికి కూడా కుళాయి కనెక్షన్ ఇవ్వడంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. గ్రామాల్లో ఎక్కడా కూడా తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. అవపరమైన చోట ట్యాంకర్ల ద్వారా నీటిని అందించాలని, పైపులైన్లు వేసి నీటి సరఫరా చేసే వీలున్నచోట త్వరితగతిన పైపులైన్లు వేసి నీటి సరఫరా చేయాలని సూచించారు. గ్రామసచివాలయాలకు అనుసంధానంగా నిర్మిస్తున్న సామాజిక మరుగుదొడ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి మాదిగల ఆత్మీయసమావేశానికి తరలిరండి

**నెల్లూరుటౌన్, మే27, ప్రభాతవా :** నెల్లూరు జిల్లాలో మాదిగలు దీర్ఘకాలికంగ ఎదుర్కొంటున్న అపరిష్కృత సమస్యల సాదనతోపాటు రాజకీయ ప్రాధాన్యతలపై న్యాయబద్ధంగ ఉద్యమించేందుకు ఈనెల 28వతేది ఆదివారం మాదిగల ఆత్మీయసమావేశం ఏర్పాటుచేయడం జరిగిందని సీమాంధ్ర ఎం.ఆర్.పి.ఎస్ వ్యవస్థాపక రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ పందిటి సుబ్బయ్యమాదిగ తెలిపారు. ఈసమావేశం నెల్లూరు నగర పరిధిలోని జాకీర్‌హుస్సేన్ నగర్‌రోడ్డు సత్యన్నారాయణపురంలోని ఎస్.వి.ఆర్ పాఠశాల ప్రాంగణంలో ఆదివారం ఉదయం 10.30గంటలకు ప్రారంభమౌతుందని ఆయన తెలిపారు. శనివారం సాయంత్రం ఆయన మాట్లాడుతు ఈసమావేశానికి జిల్లా నలుమూలలనుంచి భారీగ మాదిగలు స్వచ్ఛందంగ తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75సంవత్సరాలు అవుతున్నప్పటికి అన్నిరంగాలలోను మాదిగలు ఇంకను వెనుకబాటు తనంలోనే ఉన్నారని ప్రత్యేకించి నెల్లూరుజిల్లాలో మాదిగలు దుర్భరంగజీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అక్షరాస్యత రాజ్యాదికారంతోనే మాదిగల అభివృద్ధి సాధ్యమవుతుందని రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఏరాజకీయపార్టీ అయితే చట్టసభల్లో రాజకీయ ప్రాధాన్యతతోపాటు అన్న రంగాలలోను సముచిత స్థానం సమకూరుస్తాయో ఆరాజకీయపార్టీకే మాదిగల సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆయన స్పష్టంచేశారు. రాష్ట్రవ్యాప్తంగ మాదిగలందరిని ఏకత్రాటిపై ఉంచేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని ఇందులోభాగంగ నెల్లూరు జిల్లాలో ఆత్మీయసమావేశం ఏర్పాటుచేసుకొని అందరి సూచనలను పరిగణలోకి తీసుకొని భవిషత్ కార్యాచరణ రూపొందిస్తామని స్పష్టంచేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో మాదిగల ఆత్మీయసమావేశం నిర్వహించి రాష్ట్ర వ్యాప్తంగ మాదిగలందరిని ఒకేగొడుకు కిందకు చేర్చడమే తమప్రదాన లక్ష్యమన్నారు.

## వికలాంగుడైన చిన్నారికి ప్రసన్న 25 వేలు ఆర్థిక సహాయం



**బుచ్చి మే 27 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాలెం నగరపాలక పంచాయితీలోని 7 వ వార్డులో చిన్నారి హుసేన్‌కి 25 వేలు రూపాయాలు ఆర్థిక సహాయాన్ని కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అందజేశారు. బాబు విషయాన్ని 7 వవార్డు కౌన్సిలర్ షేక్ షకిలాబేగం, డాక్టర్ అల్లాబక్ష ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వెళ్లగానే ఆయన స్పందించారు. 25 వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా షకిలాబేగం, డాక్టర్ అల్లాబక్ష ఎమ్మెల్యేకి ప్రత్యేకంగా దన్యవాదాలు తెలిపారు.

## కావలి ఏరియా వైద్యశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే



**కావలి, మే 27 ప్రభాతవార్త** కావలి ఏరియా వైద్యశాలను శనివారం కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తనిఖీ చేశారు. రోగుల వార్డులలో రోగుల్ని పరామర్శించి వైద్య సదుపాయాలపై వాకబు చేశారు. వైద్యశాలలోని ప్రతి రూమును పరిశీలించారు. వైద్యులతో చర్చలు జరిపారు. ఏరియా వైద్యశాల ఆవరణలో 20 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న నూతన భవనాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ని, ఇంజనీర్‌ను ఆదేశించారు. వారికి కొన్ని సలహాలు, సూచనలు అందజేశారు. వైద్యశాల పనితీరుపై సంతృప్తిని వ్యక్తం చేశారు. కావలి ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్, ప్రముఖ గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ కామంచి సుబ్బారావు, డాక్టర్లు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి



**బుచ్చి మే 27 ప్రభాతవార్త** కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి మానవత్వానికి నిర్వచనం అని పలువురు ఆయనను ప్రశంసించా రు. బుచ్చిరెడ్డిపాలెం నగరపాలక పంచాయితీలోని 9 వార్డులు ఇంజనీరింగ్ అసిస్టెంట్ పూజిత టిపిన్ చేస్తు తట్టుకొని కింద పడిపోయింది. అందరు అమ్మాయిని లేపి కూర్చిలో కూర్చోబెడుతున్నారు. అదే సమయంలో ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి అక్కడికి వచ్చారు. ఏమి జరిగిందని అడిగారు వెంటనే పెయిన్ కిల్లర్ స్ప్రేయర్ తెప్పించి ఆ అమ్మాయి కాలికి స్ప్రేచేసి ,ఆ అమ్మాయిని ఎమ్మెల్యే కారులో నెల్లూరులోని ఆమె ఇంటి వద్ద దించి రమ్మని పంపించారు. అందరు హ్యాట్సాఫ్ ప్రసన్న కుమార్‌రెడ్డి అని ప్రశంసించారు.

## వాలంటీర్ల సేవలు అభినందనీయం



అనంతసాగరం, మే27ప్రభాతవార్త: గ్రామ, వార్డు వాలంటీర్ల సేవలు అభినందనీయమని సోమశిల పంచాయతీ సెక్రటరీ పుల్లయ్య పేర్కొన్నారు. అనంతసాగరం మండలం సోమశిల గ్రామ సచివాలయంలో శనివారం పంచాయతీ సెక్రటరీ పుల్లయ్య అధ్యక్షతన వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని నిర్వహజంచారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గ్రామ వార్డు వాలంటీర్లు తమ పరిధిలోని 50కుటుంబాలకు చేదోడు వాదోడుగా నిలుస్తున్నందున గ్రామ వార్డు సచివాలయాలకు ప్రజలకు మధ్య మంచి సంధాన కర్తలుగా , పారదర్శకంగా వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించడంలో సహాయకారిగా వ్యవహరిస్తున్నందుకు గాను జగనన్న సంక్షేమ క్యాలెండర్‌ను అనుసరిస్తూ ఎప్పుడు ఏ పథకం అమలవుతుందో ప్రజలకు వివరిస్తూ అర్హులతో దరఖాస్తు చేస్తున్నందుకు గాను వాలంటీర్ల సేవలను గుర్తించి ఈ సత్కారం చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఉముఖ్యమంత్రికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సేవావజ్ర అవార్డు గ్రహీతలు దాసరి ఆదిలక్ష్మి, రామాయణం సునీత, సేవారత్న అవార్డు గ్రహీత మీనాక్షికి సేవా మిత్ర వాలంటీర్లను శాలువాలతో సన్మానించి మెడల్ , ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎస్.కె.మహబూబ్‌బాషా, సచివాలయం కన్వీనర్ జి.సరస్వతి, వైసిపి నాయకులు జి.ఈశ్వరయ్య, జి.కృష్ణయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరి సంక్షేమం జగనన్న బాధ్యత -ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి



**అనంతసాగరం, మే27ప్రభాతవార్త:** మండలంలోని కామిరెడ్డిపాడు సచివాలయ పరిధిలోని గౌరవరం గ్రామంలో ఆయన శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిచారు. ఈసందర్భంగా గైరవం గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్ళి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అందజేసిన కరపత్రాలను ఇంటింటికి అందజేశారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఎమ్మెల్యే మేకపాటి పర్యటన సమయంలో కొందరు కాలనీవాసులు తమ కాలనీలో అంగన్‌వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించేలా చూస్తామన్నారు. తమకు సాగుభూములు , ఇంటి స్థలాలు లేవని తెలపడంతో రెవెన్యూ అధికారులకు సమస్యల్ని నమోదు చేసుకొని అర్హులకు ఇంటి స్థలాలు అందేలా చూడాలన్నారు. ఎస్టీకాలనీలో కుంటా లలితమ్మ తమకు పించను అందజేయాలని తమ కుమారుడు దివ్యాంగుడని సహాయం చేయాలని కోరారు. లలితమ్మకు కొంత నగదు అందజేసి దివ్యాంగ కుమారుడిని జాగ్రత్తగా చూసుకోవాలని వచ్చే నెల నుండి అధికారులు పించను అందజేస్తారన్నారు. అనంతరం ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రివైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ప్రతి సచివాలయం పరిధిలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందజేస్తు వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తున్నారని , అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధిలోకి రావాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపిపి పెయ్యల సంపూర్ణ, డిప్యూటీ తహసిల్దార్ టి.ప్రదీప్, అగ్రహారం సర్పంచ్ లక్ష్మీదేవి, మండల సచివాలయాల కోఆర్డినేటర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి, శోభ , నాయకులు , అధికారులు పాల్గొన్నారు.

## అపరిష్కృత సమస్యల పరిష్కారానికే నిరసన



**వింజమూరు, మే27ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల అపరిష్కృత సమస్యల పరిష్కారానికే ఎపిజిఇఎ సంఘం రాష్ట్ర సలహామండలి చైర్మెన్ , స్థానిక తహసిల్దార్ చొప్పా రవీంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.ఎస్.సూర్యనారాయణరావ్, కార్యదర్శి ఆస్కార్‌రావ్‌ల పిలుపుమేరకు ప్రభుత్వ ఉద్యోగుల డిమాండ్‌లను పరిష్కరించాలని కోరుతూ శనివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఎపిజిఇఎ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షకు తహసిల్దార్ రవీంద్రబాబు అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా రవీంద్రబాబు మాట్లాడుతూ ప్రతి నెలా 1వ తేదీన జీతాలు చెల్లించాలని, ప్రభుత్వ ఉద్యోగులు అడగడం ఈ ప్రభుత్వ దుర్భర పరిస్థితులకు దర్పణం పడుతుందన్నారు. తమ సమస్యల పరిష్కారం కోరుతూ ఉద్యోగులు ఉద్యమాలకు దిగడం జరుగుతుందన్నారు . ప్రభుత్వ , ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పెన్షనర్లు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల హక్కులను ప్రభుత్వం కాలరాస్తూ కనీసం నెలనెలా వచ్చే జీతాల విషయంలో కూడా జాప్యం చేస్తూ ఉద్యోగులు దాచుకున్న జిపిఎఫ్ , ఇపిజిఎల్ ఐ వంటి నిధులను సక్రమంగా వాడుకోనివ్వకుండా సరండర్ లీవ్‌ల వంటి అనేక ఉద్యోగుల రాయితీలను మంజూరు చేయకుండా ప్రభుత్వ ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేయడం సముచితం కాదన్నారు. ఈతరుణంలో ఉద్యమమే శరణ్యంగా భావించామన్నారు. వెంటనే సిపిఎస్‌ను రద్దుపరచి ఒపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. ప్రతినెలా 1వ తేదీన జీతభత్యాలు చెల్లించేలా ప్రత్యేక చట్టం రూపొందించాలన్నారు. 11వ పిఆర్‌సి అమలు, ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాల్లో భాగంగా ఆర్థికపరమైన బకాయిలను , డిఎలను వెంటనే విడుదల చేయాలని కోరారు. పదవి విరమణ చేసిన ఉద్యోగులకు రిటైర్డ్ అయిన వెంటనే ఆర్థిక ప్రయోజనాలను పూర్తిస్థాయిలో కలి ్పంచే ప్రణాళికలను చేయాలన్నారు. తదితర సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జావీద్, ఎపిజిఇఎ తాలూకా అధ్యక్షులు శ్రీనివాసులురెడ్డి, తాలూకా ప్రధాన కార్యదర్శి షేక్ శిరాజ్, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయిలో ఆదాని వరల్డ్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**ముత్తుకూరు, మే27, ప్రభాతవార్త** అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో ఈటానగర్‌లో నిర్వహించిన జాతీయస్థాయి ఫ్లోర్ కర్లింట్ మిక్స్‌డబుల్‌తమ స్కూల్‌కి చెందిన పి.మేధాన్ష్‌రెడ్డి(7వ తరగతి ), పి.తన్మయ్‌తేజ్‌రెడ్డి(4వ తరగతి రజత పథకం సాధించారని ఆదాని వరల్‌నడ స్కూల్ ప్రిన్సిపాల్ తెలియజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పిల్లలను, తల్లి దండ్రలను, ఉపాధ్యాయులను ప్రిన్సిపల్ ఎస్. సత్యనారాయణ అభినందించారు. క్రీడా నైపుణ్యాలను ప్రోత్సహించడంలో ఆదాని వరల్డ్ స్కూల్ ఎప్పుడూ ఒక అడుగు ముందుంటుందని తెలియజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయు బృందం పాల్గొన్నారు.

## బిసి హాస్టల్ విద్యార్థి భార్గవ్‌కి రాష్ట్ర స్థాయి పురస్కారం



సంగం మే 26 ప్రభాతవార్త బిసి వసతిగృహాలలో అద్భుతమైన ఫలితాలు సాధించినట్లు సంక్షేమాధికారి శివకుమార్ తెలిపారు. సంగం మండలం అన్నారెడ్డిపాళెం గ్రామానికి చెందిన బిసి హాస్టల్ విద్యార్థి బొమ్మ లాట భార్గవ్ 583 మార్కులు సాధించి విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో బిసి సంక్షేమశాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ చేతులు మీదుగా పురస్కారాన్ని అందుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్బంగా విద్యార్థి బార్గవ్‌ని అందరు అభినందించారు. అన్నారెడ్డిపాళెం బిసి హాస్టల్‌లో ఎక్కుమంది విద్యార్ధులు 5వందలపైన మార్కులు సాధించారని ఆయన తెలిపారు. జిల్లా బిసివేల్ఫేర్ అదికారి వై.వెంకటయ్య, ఎబిసిడబ్ల్యూ శ్రీదేవి సూచనల మేరకు విదా ్యర్ధులను బాగా చదివించడం జరిగిందని అన్నారు. ఈ సంద ర్భంగా వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అలాగే హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున రెడ్డికి, ఉపాధ్యాయులకు ఆయన ప్రతే ్యకంగా ధన్యవాదాలు చెప్పారు.

## యోగా ద్వారా మానసిక ప్రశాంతత.. ఆరోగ్యం



రాపూరు, మే27ప్రభాతవార్త క్రమం తప్పకుండా యోగా చేయడం ద్వారా మానసిక ప్రశాంతతో పాటు మంచి ఆరోగ్యం కూడా లభిస్తుందని రాపూరుగ్రంధాలయ అధికారిణీ ధనమ్మ తెలిపారు. వేసవి శిక్షణా తరగతులలో బాగంగా శనివారం గ్రంధాలయానికి వచ్చిన విద్యార్ధులచేఆమో యోగా చేయించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రోజు కోంత సమయం యోగాకి కేటాయించడ ద్వారా మానసికప్రశాంతతో పాటు, ఆరోగ్యం లభిస్తుందని దీనితో పాటు ఏకాగ్రత కూడా పెరుగుతుందని తెలిపారు. ప్రతి నిత్యం కోంత సేపు యోగా చేయడం జివితంలో ఒక బాగంగా మార్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయం సహాయకుడు వెంకటేశ్వర్లు విద్యార్ధులు తదితరులున్నారు.

## అత్యవసర వైద్యంపై అవగాహన తప్పనిసరి




**నెల్లూరు మే 27, ప్రభాతవార్త-వైద్యం** అత్యవసర వైద్యం, ప్రధమ చికిత్సల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగిఉండాలని మెడికవర్ ఆసుపత్రి అత్యవసర విభాగాధిపతి డాక్టర్ కృష్ణచైతన్య, ట్రాఫిక్ డిఎస్పీ అబ్దుల్‌సుభాన్‌లు పేర్కొన్నారు. ప్రపంచ అత్యవసర మెడిసన్ డే సందర్భంగా శనివారం నగరంలోని విఆర్సీ కూడలిలో మెడికవర్ ఆసుపత్రి వైద్య బృందంచే ప్రజలకు అత్యవసర సమయంలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవడంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సుభాన్, కృష్ణచైతన్యలు మాట్లాడుతూ రోడ్ మీద యాక్సిడెంట్లు, ఆడుకుంటూ, డాన్స్, ఎక్సర్‌సైజ్‌లు చేస్తూ ఎంతోమంది మరణించడం ఈ మద్య కాలంలో ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. అలాంటి అత్యవసర సమయాల్లో ప్రధమ చికిత్స ద్వారా ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చన్నారు. ప్రతి ఒక్కరు అత్యవసర ప్రధమ చికిత్స, సీపిఆర్‌లను నేర్చుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. ఆకస్మిక గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్, సెప్సిస్ పాలీట్రామా అనేది ఏవరికైనా మొదటి గంటలో జరిగే చికిత్స బంగారు సమయమన్నారు. ప్రధమ చికిత్స అనంతరం ఎంత త్వరిగతిన వారిని ఆసుపత్రికి తీసుకువెళ్ళితే ప్రాణాపాయస్థితి నుండి కాపాడవచ్చన్నారు. ప్రాణాపాయస్థితిలో ఉన్నవారికి తక్షణమే వైద్యం అందించడం వల్ల త్వరగా కోలుకునే అవకాశం కలుగుతుందన్నారు. ప్రపంచ ఎమర్జెన్సీ డే లాంటి కార్యక్రమాలతో అత్యవసర సమయాల్లో చురుకైన ప్రతి స్పందనదారులుగా మారేందుకు ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజలకు అత్యవసర సమయంలో వైద్యం ఏలా చేయాలనే దానిపై మెడికవర్ వారు అవగాహన కార్యక్రమం చేపట్టడం సంతోషించదగ్గ విషయమని ట్రాఫిక్ డిఎస్పీ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆ ఆసుపత్రి వైస్ ప్రెసిడెంట్ మహేశ్వరరెడ్డి, సెంటర్ హెడ్ డాక్టర్ గణేష్‌నాగిరెడ్డి, రీజినల్ మార్కెటింగ్ హెడ్ ఉదయ్‌భాస్కర్, సురా.భాస్కర్‌రెడ్డి, డాక్టర్లు బిందుశ్వేత, సాహిత్యరెడ్డి, కిరణ్, నర్సింగ్, మార్కెటింగ్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన ఎంఎల్‌హెచ్‌పీల శిక్షణ




**నెల్లూరు మే 27, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని దర్గామిట్టలో ఉన్న సర్వజన ప్రభుత్వ మెడికల్ కళాశాలలోని సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ఎంఎల్‌హెచ్‌పీలు (సీహెచ్‌ఓ)లకు బేసిక్ లైఫ్ స్కిల్స్ శిక్షణా తరగతులు శనివారంతో ముగిశాయి. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జిల్లా ఇన్‌చార్జ్ డీఎంహెచ్‌ఓ డాక్టర్ వెంకటప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణలో ప్రధమ చికిత్స, పాముకాటు, ఐవి ఇన్‌జెక్షన్స్, గాయాలకు కుట్లువేయడం, గాయాలను శుభ్రపరచడం లాంటి వివిధ శరీరభాగాలకు అవసరమైన ఇన్‌జెక్షన్లు వేసే విధానాలు చేర్చుకున్నవారు, దానిని ప్రజలకు అవసరమైన సందర్భాల్లో నైపుణ్యంతో మెరుగైన వైద్య ఆరోగ్యసేవల కల్పనకు వీలుకలుగుతుందని పేర్కొన్నారు. తదుపరి శిక్షణ పొందినవారికి సర్టిఫికేట్లను అందచేశారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ హరిశ్చంద్రసతీష్, డీపిఎంఓ, డాక్టర్ బ్రహ్మేశ్వర్, హెచ్‌డబ్ల్యూసి, ఎంఓలు పాల్గొన్నారు.

## ప్రసన్న వెంకటేశ్వరస్వామికి ఊంజల్ సేవ



**బిట్రగుంట, మే 27 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండ బిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శని వారం ఊంజల్ సేవ, సహస్ర దీపాలంకరణలు నిర్వహించారు. జిల్లా నలు మూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి శ్రీవారిని, అమ్మ వార్లను దర్శించుకున్నారు. భక్తులకు ఉచితంగా మంచినీరు, మజ్జిగ. అన్న దానం వసతులను దేవస్థానం కల్పించింది. దేవస్థానం పాలకమండలి చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి, ఇవో రాధాకృ ష్ణలు, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

## కారు ఢీకొని కొరియర్‌బాయ్ మృతి



**వరికుంటపాడు, మే27, ప్ర భాత వార్త:** వరికుంటపాడు బస్టాండ్ సమీపంలో బైక్‌పై రోడ్ ప్రక్కన నిలబడివున్న కొరియర్‌బాయ్‌ను కారుడీకొనడంతో బాయ్ మృతిచెందినసంఘటన శనివారం చోటుచోసుకుంది. ఎస్.ఐ విజయశ్రీనివాస్ కదనం మేరకు ప్రకాశం జిల్లా కోవిలంపాడు గ్రామానికి చెందిన షేక్ షంషూర్(37) కొరయర్‌బాయ్‌గ పనిచేస్తు శనివారం వరికుంటపాడులో డెలివరి చేసేందుకువచ్చి రోడ్‌ప్రక్కన నిలబడి కష్టమర్లకు ఫోన్‌కాల్‌చేస్తుండగ గుర్తుతెలియని కారు డీకొట్టి వెళ్ళింది. స్తానికులు వెంటనే అతనిని స్తానిక ప్రాదమిక ఆరోగ్యకేంద్రానికి తరలించగ ప్రాదమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం ప్రకాశం జిల్లా పామూరులోని ఓప్రవేటు వైద్యశాలకు తరలించగ అక్కడ చికిత్సపొందుతు మృతి చెందాడు. దీనిపై కేసునమోదుచేసి ధర్యాప్తుచేస్తున్నట్లు ఎస్.ఐ తెలిపాడు.

## శ్రీ వెంకటేశ్వర ఆఫ్ కాలేజీకి విద్యా ప్రమాణిక 'అసోదామ్ అవార్డు'




**కొడవలూరు మే 27 ప్రభాతవార్త:** కొడవలూరు మండలం, నార్త్‌రాజుపాలెంలోని శనివారం శ్రీ వెంకటేశ్వర ఆఫ్ ఇంజనీరింగ్ కాలేజ్‌కి భారతీయ ప్రముఖ అనుబంధ సంస్థ అయిన అసోదామ్ ( అసోసియోటేడ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఫర ఇండియా) యొక్క "నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్" విభాగం భారతదేశ రాజధాని ఢీల్లీలో జరిగిన16ర ఇంటర్నేషనల్ ఎడ్యూకేషనల్ లీడర్ షిప్ మరియు స్కిల్ డెవలప్మెంట్ సదస్సులో యువత విద్యా వికాసం, ఉద్యోగ కల్పన, స్కిల్ డెవలప్మెంట్ మొదలగు అంశాలలో గత 12 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్‌లోని జిల్లాల్లో అగ్రగామిగా ఉన్న కారణముగా "ఇన్సిట్యూట్ ఆఫ్ ది ఇయర్ సౌత్ అవార్డు రావడం చాలా ఆనందంగా ఉన్నదని కాలేజీ చైర్మన్ డాక్టర్ పెనుబల్లి బాబు నాయుడు విలేకర్ల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత 5సంవత్సరములు ఏఐసిటిఇకు చైర్మన్‌గా అద్భుత సేవలు అందించిన అనీల్ సహస్రబుద్దే ప్రారంబోత్సవముతో మొదలైన అసోదామ్ ఎడ్యూకేషన్ సదస్సు స్థానిక న్యూఢీల్లీలోని హోటల్ షాంగ్రిలాలో విద్యారంగంలోని అతిరధులు సమక్షంలో ప్రారంభమైనదని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కుమార్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు.

## వవ్వేరు గ్రామంలో ఉచిత వైద్యశిబిరం



**బుచ్చి మే 27 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలం వవ్వేరు గ్రామంలో వైస్ చైర్‌పర్సన్ కోటంరెడ్డి లలితారెడ్డి ,శ్రీకాం త్‌రెడ్డి నేతృత్వంలో కిమ్స్‌వైద్య శాల వారు ఉచిత వైద్యశి బిరం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిధిగా సిఐ దశరదరామారావు పాల్గోన్నారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతు గ్రా మంలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ సంద ర్భంగా కోటంరెడ్డిలలి తా రెడ్డి మాట్లాడుతు ప్రతి 2 నెలలకొకసారి ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేయనున్నట్లు ఆమె తెలిపారు. కిమ్ ్స వైద్యులకు ఆమె ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. డాక్టర్ హరిక వైద్యపరీక్షలు నిర్వహించారు. వంద మందికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపీణి చేశారు. 20 వవార్డు కౌన్సిలర్ చలంచర్ల శ్రీదేవి ,వైద్యసిబ్బంది, పాల్గోన్నారు.

## వాటర్ ప్లాంట్‌లు ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి



**బుచ్చి మే 27 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం 9 వవార్డులోని వాటర్ ప్లాంట్‌ను కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ప్రారంబించారు. తెలంగాణా (నిజామాబాద్)కి చెందిన ఎంపి రాజ్యసభసభ్యులు కె.ఆర్.సురేష్‌రెడ్డి ఎంపి నిధులతో 7 లక్షలతో ఈ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. మరో వాటర్ పదో వవార్డులో ప్రారంభించారు. ఈ వాటర్ ప్లాంట్ నర్సారావుపేట ఎంపి కృష్ణదేయరాయులు 6.5 లక్షలతో మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. వారికి ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో కోవూరు నియోజకవర్గం యువజన విభాగం అద్యక్షులు నల్లపరెడ్డి రజిత్‌కుమార్‌రెడ్డి, పెన్నడెల్టా ప్రాజక్టు మాజీ చైర్మన్ యర్రంరెడ్డి గోవర్దన్‌రెడ్డి, మేనకూరు సీతారామిరెడ్డి, వైస్ చైర్ పర్సన్ కోటంరెడ్డి లలితారెడ్డి, వైస్ చైర్మన్ షేక్ షాహుల్, టౌన్ అద్యక్షులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, రూరల్ అద్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి, కౌన్సిలర్లు యరటపల్లి శివకుమార్‌రెడ్డి, షేక్ షకిలాబేగం, పఠాన్ నస్రీన్, అందె ప్రత్యూషా, మైనార్టీనాయకులు షేక్ అల్లాబక్ష, మోర్ల జయంతి, యానాదిరెడ్డి, మోర్ల మురళీ, చీర్ల ప్రసాద్ ,ఆర్‌డబ్ల్యూస్ డిఇ లీలాప్రకాష్, ఎంపిడిఓ నరసింహరావు, కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, సిఐ రామారావు, ఎస్ఐ వీర ప్రతాప్, డిప్యూటి తహసిల్దారు విజయ్‌కుమార్ , బెల్లం మల్లారెడ్డి ,పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## సంచార పశు ఆరోగ్య సేవను ప్రారంభించిన ఎమ్మెల్యే




**అల్లూరు, మే 27 ప్రభాతవార్త** అల్లూరులో సంచార పశు ఆరోగ్య సేవ మొబైల్ వ్యాన్‌ను శనివారం కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు ఆరోగ్య సేవ మొబైల్ వ్యాన్ ద్వారా ఇంటి వద్దకే మూగజీవాలకు వైద్యం చేసేందుకు పశు వైద్యులు వస్తారని ఈ సేవలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ మొబైల్ వ్యాన్ అల్లూరు, బోగోలు, దగదర్తి మండలాల్లోని రైతులు పెంచుకుంటున్న పశువులు, గొర్రెలు, మేకలు వంటి వాటికి వైద్యం చేయించుకునేందుకు 1962 నెంబరుకు ఫోన్ చేసి వైఎస్ఆర్ సంచార పశు ఆరోగ్య సేవలను వినియోగించుకోవాలని కోరారు. జగనన్న రైతులకు మేలు చేసేందుకు ఈ వ్యాన్‌ను ప్రవేశపెట్టారని ఆయన తెలిపారు. పశు వైద్యులు పరమేశ్వరుడు, వైసిపి మండల కన్వీనర్ దండా కృష్ణారెడ్డి, వైసిపి సీనియర్ నాయ కులు నీలం సాయికుమార్, ఊటు శ్రీకాంత్‌రెడ్డి, ఉస్మాన్ షరీఫ్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాలంటీర్లకు వందన కార్యక్రమంలో ఎమ్మెల్యే



**అల్లూరు, మే 27 ప్రభాతవార్త** అల్లూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో వాలంటీర్లకు వందన కార్యక్రమంలో శనివారం కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొని వాలంటీర్లను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న నియమించిన వాలంటీర్లు కరోనా కష్టకాలంలో ప్రజలకు మెరుగైన సేవలందించారని వారి సేవలు మరువలేనివన్నారు. జగనన్న ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్నారని కొనియాడారు. అనంతరం మోపూరు, సింగపేట సచివాలయాలలో పనిచేస్తున్న వాలంటీర్లకు అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీరామకృష్ణ, కమిషనర్ ఫణికుమార్, ఎంపిడివో శ్రీదేవి, ఇవోపిఆర్‌డి పెంచల వీరేంద్ర, అల్లూరు మండల వైసిపి కన్వీనర్ దండా కృష్ణారెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు నీలం సాయి కుమార్, ఊటు శ్రీకాంత్‌రెడ్డి, ఎంపిపి దర్శిగుంట శశిరేఖ, జెడ్పీటీసీ వేణమ్మ, అధికారులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## అవినీతికి మారుపేరైన కమిషనర్ శివారెడ్డికి మళ్లీ బాధ్యతలా?



**కావలి, మే 27 ప్రభాతవార్త** అవినీతికి మారుపేరైన సెలవులో వెళ్లిన కమిషనర్ శివారెడ్డిని మళ్లీ కావలికి తెచ్చుకోవడంలో ఎవరెవరికి ఎంతెంత వాటా, ఒప్పందాలు ఎలా కుదిరాయి అంటూ జనసేన సీనియర్ నేత యం.వి.సిద్దు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కావలి పట్టణం రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో శనివారం జనసేన నేతలు మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో యం.వి.సిద్దు మాట్లాడారు. కావలి ఆర్డీవో శీనానాయక్, కమిషనర్ శివారెడ్డిలపై సోమవారం కోర్టులో కేసులు వేస్తున్నట్లు ఆయన హెచ్చరికలు చేశారు. కావలి మున్సిపాల్టీని ప్రక్షాళన చేస్తానన్న మున్సిపల్ స్పెషలాఫీసర్, కావలి ఆర్డీవో శీనానాయక్ మళ్లీ అవినీతిపరుడైన శివారెడ్డిని ఎలా తీసుకొచ్చారని ఆయన ప్రశ్నించారు. కావలిలో పండ్ల బండి నుండి రియ ల్టర్ల దాకా ప్రతి పనికి ఒక రేటు కట్టి దోచుకున్న మున్సిపల్ కమిషనర్ శివారెడ్డి అని అన్నారు. ఆయనపై అనేక ఆరోపణలు వెల్లువెత్తడంతో అధికార పార్టీ నేతలు దీర్ఘకాలిక సెలవుపై శివారెడ్డిని పంపారన్నారు. వీడ్కో లు సభ ఏర్పాటు చేసి సన్మానాలు, సత్కారాలు చేసి పంపారన్నారు. ఇటువంటి పరిస్థితులలో మళ్లీ ఆయనను కావలికి తీసుకురావడంలో ఎలాంటి ఒప్పందాలు జరిగాయో చెప్పాలన్నారు. కమిషనర్ శివారెడ్డి సెలవుపై వెళ్లిన రెండో రోజే మీడియా సమావేశంలో కావలి మున్సిపాల్టీని ప్రక్షాళన చేస్తున్నానని ప్రకటించిన ఆర్డీవో శీనానాయక్ ఇప్పుడేమి సమాధానం చెబుతారన్నారు. కావలి పట్టణంలో దోపిడీదారులకు కాలువలు, గుంతలు ఆక్రమించుకునే రియల్టర్లకు కమిషనర్ శివారెడ్డి మద్దతు ఇస్తూ అక్రమ లేఅవుట్లను, అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ భారీగా ముడుపులు తీసుకున్న విషయం అందరికి తెలుసునన్నారు. ఇలాంటి కమిషనర్‌పై ప్రైవేట్ కేసులు వేసి ఎసిబి అధికారులకు పట్టిస్తామన్నారు.

**పవన్‌కళ్యాణ్‌ను కించపరుస్తూ ఫ్లెక్సీలు వేయడం సహించం...** కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పవన్‌కళ్యాణ్‌ను కించపరుస్తూ కావలిలో ఫ్లెక్సీలు వేయడాన్ని జనసైనికులు సహించరని సిద్దు హెచ్చరికలు చేశారు. మా అధినాయకుడు పవన్‌కళ్యాణ్‌పై ఫ్లెక్సీలు వేస్తే ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డిపై కూడా ఎలాంటి ఫ్లెక్సీలు వేయాలో మాకు తెలుసునన్నారు. అభివృద్ధి చేయమని ప్రజలు ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే దోపిడీ, అరాచకాలు చేయడం మంచిదికాదన్నారు. కావలి పట్టణంలో తుమ్మలపెంట రోడ్డు, వైకుంఠపురం బ్రిడ్జి, మున్సిపల్ మినీ స్టేడియం శిలాఫలకాలకే పరిమితమయ్యాయే తప్ప ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఒక్క అభివృద్ధి పనికూడా చేయలేదన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు బుద్ధిచెప్పేందుకు సిద్దంగా వున్నారన్నారు. ఈ సమావేశంలో జనసేన సీనియర్ నేత, కాపు, బలిజ సంఘం అధ్యక్షులు తోట వెంకట శేషయ్య, రూరల్ మండల అధ్యక్షుడు తిరుపతిస్వామి, బోగోలు మండల నేత చంటి, విద్యార్థి నాయకులు విజయ్, తోట సాయి, సాజిద్, మోహిద్, వాహిద్, సయ్యద్ తదితరులు పాల్గొని మాట్లాడారు.

## అర్హులైన ప్రతి పేదవారికి సంక్షేమపథకాలు



**సైదాపురం మే 27 ప్రభాతవార్త** రాష్ట్రంలోని అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమపథకాలు అందిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమం త్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని ఆంధ్రప్రదేశ్ కమ్యునిటీ డవలప్‌మెంట్ చైర్మన్ , వెంకటగిరి నియోజకర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని పాలూరు, రాజుపాళెం గ్రామంలో శనివారం గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గోన్నారు. ఈ సందర్బంగా ఆయన ప్రతి ఇంటికి వెళుతు ఆయాకుటుంబసభ్యులతో మమేకమై వారి సమస్యలు తెలుసుకుంటు ప్రభుత్వం ద్వారా పొందిన సంక్షేమపథకాలు గురించి వివరిస్తు లబ్దిదారులకు బుక్‌లేట్‌ను అందించారు. ప్రజలు చెబుతున్న సమస్యలు తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించేందుకు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతు రాష్ట్రంలో అభివృద్దే లక్ష్యంగా ప్రతిపేదవాడికి సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నృత్యకళా సంగీత ఆకాడమి చైర్మన్ పొట్టేళ్ల శిరిషా, జెసిఎస్ మండల కన్వీనర్ మన్నారపు రవికుమార్‌యాదవ్, పాలూరు ఎంపిటిసి సభ్యులు ఎం ఈశ్వీర్‌రాజు, చెమిర్తి శ్రీనివాసులురాజు, గ్రామ సర్పంచ్ టి.రమణమ్మ, సొసైటీ అధ్యక్షులు జి.శివకుమార్, జడ్‌పిటిసి సభ్యులు చిత్తలూరు పోలయ్య, పార్టీ సీనియర్‌నాయకులు చెమిర్తి జనార్ధన్‌రాజు, తలమల మస్తానయ్య, వరప్రసాద్, కార్తిక్‌రాజు, కమలపూడి సుబ్బారెడ్డి, మండల అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

## భవన నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి



**నెల్లూరు కార్పొరేషన్, మే27, ప్రభాతవార్త** జిల్లాలో నిర్మాణంలో ఉన్న గ్రామసచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లీనిక్‌లు మొదలైన ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాలను త్వరగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని అందుకు అధికారులు అంకితభావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ ఆదేశించారు. శనివారం ఉదయం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాల పురోగతిపై పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిర్మాణంలో ఉన్న గ్రామ సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, ఇంకా మొదలుకాని భవన నిర్మాణాలను త్వరగా మొదలుపెట్టాలన్నారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## సచివాలయాలను తనిఖీ చేసిన కమిషనర్ వికాస్‌మర్మత్



**నెల్లూరు కార్పొరేషన్, మే27, ప్రభాతవార్త** నగరపాలక సంస్థ పరిధిలోని స్థానిక 39/1 మెక్లిన్స్ రోడ్, 39/3 అకిగలవారి వీధి వార్డు సచివాలయాలను కమిషనర్ వికాస్‌మర్మత్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయ ఇన్స్పెక్షన్ రిజిష్టర్, నోటీస్‌బోర్డు, హాజరురిజిష్టర్, స్పందన రిజిష్టర్‌లతో పాటు వివిధ సంక్షేమ పథకాల రికార్డులను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న సేవలను గడువులోపు పూర్తి చేయాలని, సాంకేతిక అంశాలపై కార్యాలయం నుంచి నేరుగా సూచనలు పొందాలని కార్యదర్శులకు సూచించారు. ఎస్‌డిజి సర్వే, భూహక్కు సర్వే, ఏపిసేవా పోర్టల్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, సూచించిన యాక్షన్ ప్లాన్‌ను అమలు చేయాలని తెలిపారు. అదేవిధంగా ఆస్థిపన్ను, యూజర్ ప్లాన్‌ను అమలు చేయాలని తెలిపారు. అదేవిధంగా ఆస్థిపన్ను, యూజర్ చార్జీల వసూళ్లను సచివాలయ కార్యదర్శులు వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలకు అందించే సేవల్లో నిబద్ధత పాటించాలని, తమకు నిర్ధేశించిన పన్నుల వసూళ్ల లక్ష్యాలను గడువులోపు అందుకోవాలని సూచించారు. జగనన్న కాలనీ లేఅవుట్ల నిర్మాణ పనులను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని అమెనిటీస్ కార్యదర్శులును కమిషనర్ ఆదేశించారు.

## భరత్ పోకడలపై విరుచుకుపడ్డ ఎమ్మెల్యే

**కావలి, మే 27 ప్రభాతవార్త** బిజెపి జిల్లా అధ్యక్షులు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్ పోకడలపై కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కావలి ఏరియా వైద్యశాలలో శనివారం మీడియా సమావేశంలో ఆయన బిజెపి నేతల ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. తానేదో అవినీతికి పాల్పడ్డానని గవర్నర్‌కు బిజెపి నాయకులు ఫిర్యాదు చేయడం హాస్యాస్పదంగా వుందన్నారు. భరత్‌ను జిల్లా అధ్యక్షుడుగా ఎందుకు ఎంపిక చేశారో అర్థంకావడం లేదన్నారు. కావలిలో ఎకరా 6 లక్షల రూపాయలు వుంటే 50 లక్షలు పైబడి అమ్మినట్లు ఫిర్యాదులు చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఇక్కడ ఎకరా ఎంత రేటు వుందో వీరికి తెలియదా అంటూ ఆయన ప్రశ్నించారు. విమర్శలు చేసే ముందు పద్ధతిగా వుండాలన్నారు. బిజెపి నేతలు నిరాదారమైన ఆరోపణలు చేయడం బాధ్యత కాదన్నారు. భరత్ వల్ల ఆ పార్టీకి చెడ్డపేరు వస్తుందన్నారు. 6 లక్షల ఎకరా పొలాన్ని 50 లక్షలకు ప్రభుత్వానికి అమ్మించాడని ఫిర్యాదు చేయడం బుద్దుండాలన్నారు. భరత్ కావలిలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడన్నారు. ఆయన ఇటీవల రెండు ఎకరాలు కొన్నాడని ఒక్కొక్క ఎకరా కోటి రూపాయలు పైబడి కొన్నాడని ఎమ్మెల్యే తెలిపారు.